ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 260
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 21, మార్చి 2025 | పేజీలు 7

## సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యం



3

# పొన్నం.. బడ్జెట్‌లో.. బీసీల ఊసేదీ?




- మానేరు రివర్ ఫ్రంట్‌కు మొండిచేయి
- మంజూరైన నిధులనూ నిలిపివేస్తారా..?
- పంటలకు నీరివ్వకపోతే ప్రత్యక్ష కార్యాచరణ
- జిల్లాకు మంత్రెవరో తెలియని దుస్థితి
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ జిల్లా నుంచి పెద్ద పెద్ద మంత్రులు ఉన్నారు.. సీనియర్ నాయకులు ఉన్నారు.. గతంలో తాము తెచ్చిన నిధుల కంటే జిల్లాకు ఇంకా పెద్ద ఎత్తున కేటాయింపులు జరుపుతారని ఎంతో ఆశించాం.. తీరా బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత చూస్తే జిల్లాకు కేటాయింపులు గుండు సున్నా... ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ కు నిధుల కేటాయింపు ఊసే లేదు... గతంలో మంజూరు చేసిన నిధులను కూడా విడుదల చేయకుండా మోకాలడ్డుతున్నారు...పదేళ్ళ తర్వాత రైతులు తిరిగి పంటపొలాలకు నీరందడం లేదని గోస పడుతున్నారు.. వెంటనే పంటలకు నీరు విడుదల చేయకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదు.... అని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పేరుకే ప్రజాపాలన .. ఆచరణలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందంటూ ఎద్దేవా చేశారు. బీసీల గురించి గొప్పగా చెప్పి బడ్జెట్ లో కంటితుడుపుగా నిధులు కేటాయించినా బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు నిలదీయలేదని గంగుల ప్రశ్నించారు.

- కరీంనగర్,
ఎలగందల్ టైమ్స్

2



## వకుళాభరణంకు లోహియా సామాజిక న్యాయ పురస్కారం



ఆదిలీలా ఫౌండేషన్, న్యూఢిల్లీ ప్రథమంగా ప్రదానం చేయనున్న డా. రామ్ మనోహర్ లోహియా సామాజిక న్యాయ పురస్కారానికి డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఎంపికయ్యారు. ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షుడు డా. ఎస్. ఆదినారాయణ ఈ విషయాన్ని ప్రకటించారు. దేశవ్యాప్తంగా అనేక మంది అభ్యర్థులు ఈ పురస్కారానికి నామినేషన్ సమర్పించగా, జ్యూరీ కమిటీ విస్తృత పరిశీలన అనంతరం, సామాజిక న్యాయం కోసం సుదీర్ఘకాలంగా విశేష కృషి చేస్తున్న డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

2

# పొన్నం.. బడ్జెట్‌లో బీసీల ఊసేది..?

- కరీంనగర్‌కు ఈసారీ గుండు సున్నా..
- మానేరు రివర్ ఫ్రంట్‌కు మొండిచేయి
- మంజూరైన నిధులనూ నిలిపివేస్తారా..?
- పంటలకు నీరివ్వకపోతే ప్రత్యక్ష కార్యాచరణ
- జిల్లాకు మంత్రెవరో తెలియని దుస్థితి
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ జిల్లా నుంచి పెద్ద పెద్ద మంత్రులు ఉన్నారు.. సీనియర్ నాయకులు ఉన్నారు.. గతంలో తాము తెచ్చిన నిధుల కంటే జిల్లాకు ఇంకా పెద్ద ఎత్తున కేటాయింపులు జరుపుతారని ఎంతో ఆశించాం.. తీరా బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత చూస్తే జిల్లాకు కేటాయింపులు గుండు సున్నా... ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ కు నిధుల కేటాయింపు ఊసే లేదు... గతంలో మంజూరు చేసిన నిధులను కూడా విడుదల చేయకుండా మోకాలడ్డుతున్నారు...పదేళ్ళ తర్వాత రైతులు తిరిగి పంటపొలాలకు నీరందడం లేదని గోస పడుతున్నారు.. వెంటనే పంటలకు నీరు విడుదల చేయకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదు.... అని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పేరుకే ప్రజాపాలన .. ఆచరణలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందంటూ ఎద్దేవా చేశారు. బీసీల గురించి గొప్పగా చెప్పి బడ్జెట్ లో కంటితుడుపుగా నిధులు కేటాయించినా బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు నిలదీయలేదని గంగుల ప్రశ్నించారు.

### ఏడాది దాటినా సమీక్షించరా..?

అధికారంలోకి వచ్చి 14 మాసాలు గడిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ మంత్రులకు పాలనపై, అభివృద్ధిపై సమీక్షించే తీరిక లేకుండా పోయిందని గంగుల కమలాకర్ మండిపడ్డారు. జిల్లాకు మంత్రులు ఇద్దరా ముగ్గురా అన్నది కూడా తెలియకపోయినా కనీసం ప్రజలను దృష్టిలో పెట్టుకొని అయినా వెంటనే సమీక్ష నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని.. ప్రతీ బడ్జెట్ లోనూ కరీంనగర్ నగరానికి ఏదో రూపేణా ప్రాధాన్యతనిస్తూ వచ్చిందని గంగులకమలాకర్ గుర్తు చేశారు. నగరం.. జిల్లా పేరు లేకుండా ఏ బడ్జెట్ కూడా లేదని ఆయన తేల్చిచెప్పారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం సీఎం హామీ నిధుల కోసం 350 కోట్ల రూపాయలను ఐదేళ్ళ పాటు ప్రతీయేటా బడ్జెట్ లో మంజూరు చేయించామని స్పష్టం చేశారు. ఆ నిధులతో చేపట్టిన పనులు జరుగుతుండగానే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయని.. అప్పటి వరకు కూడా కొనసాగిన పనులు కొత్త ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే స్విచ్ఛాఫ్ చేసినట్టు నిలిచిపోయాయని గంగుల ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 నెలల నుంచి ఏ ఒక్క పని కూడా జరగడం లేదని.. అదనపు మంజూరీలు అసలే లేవని.. ఉన్న పనులు నిలిచిపోయాయన్నారు. గత బడ్జెట్ లో ఎటువంటి ప్రాధాన్యత లేకపోయినా ఈసారైనా 100 కోట్లు కేటాయిస్తారని ఆశించామని.. చివరకు 50 కోట్లు అయినా కేటాయిస్తే జిల్లాకు మేలు జరిగి ఉండేదన్నారు. పాత పనులపై సమీక్ష నిర్వహించడం లేదని.. కొత్తగా చేపట్టాల్సిన పనుల గురించి పట్టించుకున్న వారే లేకుండా పోయారని మండిపడ్డారు. కొత్తగా అభివృద్ధి కోసం నిధులు తెచ్చేదెలాగూ లేనందున కనీసం తాము మంజూరీ చేసిన నిధులను అయినా తీసుకువచ్చి బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కలెక్టరేట్ లో మంత్రులు కలెక్టర్, కమిషనర్ సహా అధికారులతో మంత్రులు ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం నిర్వహించాలని గంగుల సూచించారు.

### మానేరు రివర్ ఫ్రంట్ నిధులేవీ..?

దక్షిణ భారతదేశంలోనే ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణం చేపట్టాలని తాము అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించామని.. తొలి బడ్జెట్ లోనే అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ ప్రకటించారని గంగుల కమలాకర్ గుర్తు చేశారు. 2021 జూన్ మాసంలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణ పనుల కోసం 311 కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. అనంతరం మున్సిపల్ నుంచి మరో 200 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. మున్సిపల్, ఇరిగేషన్, టూరిజం శాఖల ద్వారా ఈ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామన్నారు. 644 కోట్ల రూపాయలతో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా వాల్స్ నిర్మాణం...భూ సేకరణ చేపట్టడం... నీటిని నిల్వ చేసేందుకు చెక్ డ్యాం నిర్మాణంతో పాటు సుందరీకరణలో భాగంగా ఫౌంటేన్, బోటింగ్ తో పాటు హోటల్ నిర్మాణం ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు పలు నిర్మాణాలకు ప్రతిపాదనలు తెచ్చామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రావాలంటే మరో 100 కోట్లు కేటాయించాల్సి ఉండగా..బడ్జెట్ లో గుండుసున్నా పెట్టారని గంగుల ధ్వజమెత్తారు. ప్రాజెక్టు కోసం కొత్తగా నిధులు తీసుకురావల్సిన అవసరం లేదని.. తాము మంజూరీ ఇచ్చిన నిధులను విడుదల చేసి తక్షణమే పనులు పూర్తి చేస్తే సరిపోతుందని ఆయన సూచించారు.

### గంగుల కోసం నిధులు నిలిపివేస్తారా..?

కరీంనగర్ లో గంగుల కమలాకర్ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నందున అభివృద్ధి పనులకు నిధులను నిలిపివేస్తారా అని ఆయన సర్కారును సూటిగా నిలదీశారు. ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. కరీంనగర్ తెలంగాణలో భాగం కాదా అని ధ్వజమెత్తారు. అనేక అభివృద్ధి పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. కొత్త పనులు అటకెక్కాయని.. చివరకు పాత పనులు కూడా పూర్తి కాకుండా అడ్డుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను మంజూరు చేస్తున్న ప్రభుత్వానికి కరీంనగర్ కనిపించలేదా అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణలోనే అభివృద్ధి చెందిన కరీంనగర్ ను ఎందుకు విస్మరిస్తున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం గంగుల కమలాకర్ ఎమ్మెల్యేగా ఉన్నారని అభివృద్ధికి నిధులు నిలిపివేస్తారా అని ఆయన ప్రశ్నించారు. 14 నెలలుగా అన్ని పనులు ఆగిపోయాయని...నిధులు నిలిచిపోయాయని స్పష్టం చేశారు. చివరకు కేబుల్ బ్రిడ్జి మీద లైట్లు కూడా వెలగడం లేదని.. కొత్తగా నిర్మించిన సిరిసిల్ల రోడ్డుకు అదే దుస్థితి ఏర్పడిందని.. కరీంనగర్ ఇప్పుడు అనాథగా మారిందని గంగుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. పాత పనులు పూర్తి చేసి కొత్త పనులకు నిధులు కేటాయించకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.



### గేట్లు పగలగొడతాం..

ఇప్పటికే రైతులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కమలాకర్ ధ్వజమెత్తారు. పంట పొట్టకు వచ్చే దశలో నీరందకపోతే పెద్ద ఎత్తున నష్టంజరిగే ప్రమాదం ఉందని.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 116 క్రాస్ రెగ్యులేటరీ జంక్షన్ వద్ద సమతుల్యత పాటించక పోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఒక వైపు మంత్రి ఉన్నారనో.. మరో వైపు అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నారనో తమ ప్రాంతానికి ఒక బొట్టు తగ్గినా ఊరుకునేది లేదని... గేట్లు బద్దలు కొట్టక తప్పదని గంగుల హెచ్చరించారు.

### పొంచి ఉన్న తాగునీటి ముప్పు..

జిల్లాలో అసలు ప్రభుత్వం నడుస్తున్నదా.. అధికార పార్టీ సభ్యులు ఉన్నారా లేదా అన్నది కూడా తెలియకుండా పోయిందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ఇప్పటికే సమీక్షించాల్సిన పాలక పక్షం దాని గురించి కనీసం ఆలోచన చేయడం లేదని అన్నారు. ఎల్ ఎం డీలో 8 టీఎంసీల నీరు మాత్రమే ఉందని.. పై నుంచి నీరు రాకపోవడం.. కిందికి నిత్యం నీటిని వదలాల్సిన ఉన్నందున నెలాఖరు నాటికే నీరు కేవలం 6 టీఎంసీలకు పడిపోతుందన్నారు. అదే జరిగితే 2.5 టీఎంసీలు డెడ్ స్టోరేజీ కింద విడిచిపెట్టాల్సి ఉంటుందని.. మిగతా నీరు తాగునీటి అవసరాలకు ఏ సరిపోతాయో కూడా తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు రోజులుగా నీటిని ఎత్తిపోసేందుకు ఆన్ లైన్ బూస్టర్లను ప్రారంభించారని గుర్తు చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ప్రతీరోజు నీరు సంగతి ఎలా ఉన్నా దినం విడిచి దినం కూడా తాగునీరు అందించడం గగనంగా మారే ప్రమాదం ఉందని గంగుల కమలాకర్ హెచ్చరించారు. తక్షణమే మంత్రులు అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### పొన్నం.. బడ్జెట్ లోబీసీల వాటా ఏదీ..?

సీఎం రేవంత్ రెడ్డి బీసీల గురించి గొప్పగా చెప్పి రిజర్వేషన్లు 42 శాతం పెంచామని తీర్మానిస్తే సంతోషించామని గంగుల కమలాకర్ అన్నారు. తమ ప్రభుత్వం కూడా అనేక రంగాల్లో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే బడ్జెట్ లో ఈసారి బీసీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తారని తాము భావిస్తే కంటితుడుపుగా కేటాయించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే యేటా 20 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు బీసీలకు రావల్సిన నిధులను బడ్జెట్ లో పెట్టలేదో ప్రశ్నించలేదని నిలదీశారు. విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, రాజేందర్ రావు, ఐలేందర్ యాదవ్, గందె మహేష్, కంసాల శ్రీనివాస్, రుద్ర రాజు, బండారి వేణు, సంపత్ రావు, చెదుగు సంపత్, నారదాసు వసంత్ రావు, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

# లోహియా సామాజిక న్యాయ పురస్కారం

**డా.వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఎంపిక**

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఆదిలీలా ఫౌండేషన్, న్యూఢిల్లీ ప్రథమంగా ప్రదానం చేయనున్న డా. రామ్ మనోహర్ లోహియా సామాజిక న్యాయ పురస్కారానికి డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఎంపికయ్యారు. ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షుడు డా. ఎస్. ఆదినారాయణ ఈ విషయాన్ని ప్రకటించారు. దేశవ్యాప్తంగా అనేక మంది అభ్యర్థులు ఈ పురస్కారానికి నామినేషన్ సమర్పించగా, జ్యూరీ కమిటీ విస్తృత పరిశీలన అనంతరం, సామాజిక న్యాయం కోసం సుదీర్ఘకాలంగా విశేష కృషి చేస్తున్న డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. బీసీ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమిస్తూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిబద్ధతతో కృషి చేస్తున్న డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమకారుడిగా గుర్తింపు పొందారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ రెండో ఛైర్మన్‌గా సేవలందించారు.



# పంటలు ఎండుతున్నా పట్టించుకోరా..?

- సర్కారుపై గంగుల ఆగ్రహం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సాగునీరందక పంటపొలాలు ఎండుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దకాలం తర్వాత రైతులు తిరిగి సాగునీటి కోసం ఆందోళన చెందే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన సిఆర్ఆర్ నిధులు నాలుగున్నర కోట్ల రూపాయలతో ఖాజీపూర్ నుండి ఐలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు అధికారులకు సూచనలు చేశారు. రోడ్డును నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సీతారాంపూర్ కు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల డిఎంఎఫ్టి నిధులు సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపూర్ వార్డులో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సిఆర్ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, జంగిలి సాగర్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఖాజీపూర్ మాజీ సర్పంచ్లు, శేఖర్ రావు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, లింగయ్య ఉన్నారు.




## విద్యారంగానికి తీవ్రమైన అన్యాయం

**పీడీఎస్‌యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి స్వల్ప నిధుల కేటాయింపును ను నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి స్వల్పనిధులు కేటాయించడం బాధ్యతరాహిత్యానికి నిదర్శనం అన్నారు. 3,04965 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో కేవలం విద్యారంగానికి 23 వేల 108 కోట్లు కేటాయించిందన్నారు.ఇవి ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవు అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని నేడు కేవలం 7.7% నిధులు మాత్రమే కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు కాంసారపు రవితేజ, నాయకులు కొయ్యడ బాబు, ఎండీ అస్లాం, రమేష్, అజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ పూర్తిగా
# మోసపూరితమైనది

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే.. డొల్ల అని తేలిపోయిందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి విమర్శించారు. బడ్జెట్ తీరును విశ్లేషిస్తే.. అబద్దాలు.. అంకెల గారడీ.. 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని, మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని,



అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్‌ను సాధనంగా చేసుకోవడం సిగ్గు చేటన్నారు. 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందన్నారు. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్‌లో గొప్పలు చెప్పిన సర్కార్.. అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. మహిళలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ గత బడ్జెట్ లోనూ, ఈ బడ్జెట్‌లోనూ నయాపైసా కేటాయించలేదన్నారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతిపై బడ్జెట్‌లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు అని తెలిపారు. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదని, వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసిందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదన్నారు. కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతో పాటు కాంగ్రెస్ సర్కార్ గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.



# సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలు ఏళ్ళుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రక నిర్ణయం అని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ వర్గాలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. గత పదేళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బీసీ బిల్లుకు అనుకూలం అంటూనే, అసెంబ్లీలో ఆమోదించకుండా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని నాటి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలెపాక స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం వీరేశం తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగానికి నిధులేవీ?

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించడాన్ని నిరసిస్తూ వెంటనే బడ్జెట్ సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద ప్లకార్డ్ లతో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,రామారావు వెంకటేష్, జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. గత బడ్జెటికి ఈ బడ్జెట్ కేవలం 0.2 శాతం నిధులు కేవలం 1816 కోట్లు మాత్రమే పెంచారని, ఈ నిధులు విద్యారంగ అభివృద్ధికి ఏ మేరకు సరిపోవనిఅన్నారు. కాంగ్రెస్ మేనిఫె స్టోలో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ రెండో బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించ కపోవడం సరి కాదన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఉన్నత విద్యా బలోపేతం, ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసేలేదన్నారు. మంత్రి లేని విద్యాశాఖ పాలనలో లోపం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి నియమించకపోవడం పట్ల ఏఐఎస్ఎఫ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, జిల్లా నాయకులు మచ్చ అభిలాష్ ,దాసరి అఖిల్, అక్షయ్ కుమార్, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధానంలో సమూల మార్పులు జరగాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతదేశ ఎన్నికల విధానంలో ఒకే దేశం ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికలు) విధానం అత్యవసరమని నగర పశ్చిమ జోన్ వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి అన్నారు. నగర పశ్చిమ జోన్ పరిధిలోని డివిజన్ల రాష్ట్ర, జిల్లా, జోన్ల బిజెపి నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ వెస్ట్ జోన్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశం లో బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రం లో, పార్లమెంటుకు శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు బాగా తగ్గుతుందని, తరచూ వివిధ కారణాలతో ఎన్నికలు జరగడం వల్ల దేశం, రాష్ట్రం అభివృద్ధిలో కుంటు పడుతుందన్నారు. సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, నాయకులు దూబాల శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, బండ రమణారెడ్డి,ఎన్నం ప్రకాష్, వాసు, కో కన్వీనర్ ఎలకపల్లి రమేష్, తిరుమల్ రెడ్డి, ప్రసన్నారెడ్డి సిద్ధి సంపత్, ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వత మల్లేశం, కర్ర ప్రభాకర్ రెడ్డి ,నరోత్తం రెడ్డి, బండారి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

**బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించి కూలీలకు రక్షణ కల్పించాలని బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కోరారు. గురువారం బికెయంయు ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డి ఆర్ డి వో శ్రీధర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పని చేస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు లేక తీవ్ర ఎండ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, వో ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణి చేయాలని, దూర ప్రదేశాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రెట్లను 600 రూపాయలకు పెంచాలని, 200 రోజులు కూలీలకు పని కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎగుర్ల మల్లేశం నాయకులు నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశుపక్షాలను కాపాడుదాం





**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** హుస్నాబాద్ పట్టణంలో ప్రముఖ సామాజికవేత్త సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్ ప్రపంచ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. భూమి మీద నివసించే పశుపక్షాలను కాపాడుదామని ఆయన పిలుపునిచ్చారు. మనం ఎంతో అభివృద్ధి చెందుతున్నామని అనుకుంటున్నాము కానీ గుప్పెడంత ఉండే పిచ్చుకను కాపాడలేక పోతున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ టవర్ వల్ల వచ్చే తరంగాలు రేడియేషన్ కాలుష్యం కారణంగా ద్వారా పిచ్చుకల జాతి అంతరించిపోతున్నట్టు ఆయన ఆందోళన చెందారు. మన అందరం భావితరాల కోసం జీవవైవిద్యాన్ని కాపాడాలని ఆయన అన్నారు. పక్షులను కాపాడుదాం ప్రకృతి సమతుల్యతకు పాటు పడతామని ప్రతిజ్ఞ బోనాడు పర్యావరణ పరిరక్షణలో జీవ వైవిధ్యంలో పిచ్చికల పాత్ర గొప్పదని ఆయనే అన్నారు. వాతావరణ మార్పులకు కారణమైన మానవుడు మళ్లీ పర్యావరణ పరిరక్షణ కొరకు ఆలోచించి ప్రకృతిలో మానవుడు చేస్తున్న వికృతిని ఆపాలని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా ఆలోచించాలని ఆయన వేడుకున్నారు. ఇలాంటి మహా పుణ్య కార్యక్రమమైన పర్యావరణ మహోద్యమంలో విద్యార్థి, యువత, సమాజం కలిసి రావాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ కోరారు.



## మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆలువాల సంపత్ ఆధ్వర్యంలో గౌరవ మందకృష్ణమాదిగ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు పోరాటం,చిరకాల లక్ష్యం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవముగా ఆమోదించిన సందర్భంగా ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని మంద కృష్ణ మాదిగ చిత్రం పట్టానికి పాలభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం నర్సయ్య,పారునంది జలపతి, శనివరపు కొమురయ్య, కనకం రాములు,బోయిని సంపత్,అలువాల అనిల్, అలువాలా చందు,టేకు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించినా నేత్రాలు సజీవం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంషాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు. తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు. గురువారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహరిస్తున్నారు.

## రక్తదానం చేసిన సాగర్



**కరీంనగర్ టౌన్, ఎలగందుల టైమ్స్:** అత్యవసర పరిస్థితుల్లో రోగికి ఏబి నేగిటివ్ బ్లడ్ అవసరం ఉండడంతో తోట సాగర్ 11 సారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. ఎవరికి బ్లడ్ అవసరం ఉన్న తనను సంప్రదిస్తే బ్లడ్ ఇవ్వడానికి సిద్ధమని తెలిపారు.

## రుణాలను ఎత్తివేసే కుట్ర మానుకోవాలి

**భూక్యా తిరుపతి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కొత్తపల్లి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాజీవ్ యువ వికసం పేరుతో నూతన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా ప్రారంభించి కానీ గత రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో లక్షల మంది రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు 2019 -20 ఆర్థిక సంవత్సరంలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్క కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయి గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30000 మందికి లబ్ధిదారులకు గుర్తించి శాంక్షన్ లిస్టు తో పాటు 219 కోట్లు రూపాయలను చెక్కు రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఇస్తామన్న హామీ ఇవ్వడంలో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు ట్రై కార్ తో పాటు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల సైతం ఎంతో మంది లబ్ధిదారులు శాంక్షన్ అయినా లిస్ట్ లబ్ధిదారులు త్రివ ఆందోళన చెందుతున్నారు వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి త్రీ ఆటంకాలు ఎదురయ్య ప్రమాదం ఉంది. ఎందుకంటే రుణం తీసుకోకపోయినా శాంక్షన్ అయినట్టు ఒకసారి ఆన్లైన్లో దరఖాస్తులు ఎక్కిన తర్వాత తిరిగి ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోదు రిజెక్ట్ అవుతుంది. దీనితో లక్షలమంది యువత రాజు యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులు మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెక్కు రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో జమ చేయాలి రాజీవ్ ఇవైకాశం పేరుతో ఆన్లైన్ దరఖాస్తు స్వీకరణ మరో నెల రోజులు పొడిగించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# బెజ్జంకి మండలానికి రూ.2 కోట్లు మంజూరు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఉపాధి హామీ పథకం కింద బెజ్జంకి మండలంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం సిద్దపేట జిల్లా నుంచి 2 కోట్ల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకికి రూ. 30 లక్షలు, దాచారానికి రూ.30 లక్షలు, గుండారానికి రూ.20 లక్షలు, కల్లెపల్లికి రూ.20 లక్షలు, లక్ష్మీపూర్ కు రూ.20 లక్షలు, రేగులపల్లికి 10 లక్షలు, తోటపల్లికి రూ.0 లక్షలు, వీరాపూర్ కు 10 లక్షలు, దేవక్కపల్లికి 10 లక్షలు, బేగంపేటకు రూ.20లక్షలు, వడ్లూర్ కు 20 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. తిమ్మాపూర్ మండలానికి జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి 48.16 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరయ్యాయి. ఈ మేరకు పరిపాలన అనుమతులు లభించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని రేణికుంట గ్రామంలో ఓపెన్ బావికి 6 లక్షలు, తిమ్మాపూర్ ఎస్సీ కాలనీలో గల బావిలోడ్రిల్లింగ్,



పంప్ సెట్ కు లక్షా 15వేలు, మహాత్మానగర్ లో గల జ్యోతీబా ఫూల్ ఆశ్రమ పాఠశాల, కళాశాలలో మంచినీటి కల్పనకు కూ.5 లక్షలు, సాహెబ్ పల్లిలో ఓపెన్ బావిని హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్)గా మార్చేందుకు రూ.5 లక్షలు, ఇందిరానగర్ లో అలువాల రాజమల్లవ్వ ఇంటి నుంచి అల్తాఫ్ ఇంటి వరకు పైపు లైన్, పంపుసెట్ల కు రూ.2 లక్షలు, మంచినీటి సరఫరా పథకం పెంపుదల కోసం జూగుండ్లకు లక్ష రూపాయలు, మహాత్మానగర్ కు రూ.3లక్షలు, బోరు వేసి పంపు సెట్ల బిగింపునకు మక్తపల్లికి రూ.2 లక్షలు, నల్లగొండకు లక్షా 20 వేలు, నల్లగొండలోని గంగిరెద్దులోళ్ల కాలనీలో లక్షా 50వేలు, నర్సింగపూర్ లో పంపుసెట్ కోసం రూ.80వేలు, నేదునూరులోపాత ఎస్సీ కాలనీ నుంచి ఓహెచ్ఎస్ఆర్ వరకు పైపు లైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు, కొత్తగా బోరు వేసి పంపు సెట్ బిగింపు కోసం రూ.లక్షా 25 వేలు, నుస్తులాపూర్‌లో మజీద్ రాజయ్య ఇంటి నుంచి అలువాల మల్లయ్య ఇంటి వరకు పైపు లైన్ వేయడానికి రూ.2 లక్షలు, అలాగే ఒడ్నాల లక్ష్మీపతి ఇంటి నుండి నోముల అంజయ్య ఇంటి వరకు పైపు లైన్ కు మరో లక్షా 50 వేలు, పోచమ్మగుడి నుంచి నర్సరీ వరకు పైపు లైన్ నిర్మాణానికి లక్ష రూపాయలు, రాంహనుమాన్ నగర్ లో బోర్ బావి తోపాటు పైప్ లైన్ వేసేందుకు రూ.లక్షా 70వేలు, రేణికుంట లో పైపు హౌజ్ నుంచి పండుగ రాజయ్య ఇంటి వరకు పైప్ లైన్ వేయడానికి లక్షా 50వేలు, తిమ్మాపూర్ లో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60 వేలు, వచ్చునూరులో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60వేలు మంజూరయ్యాయి.

# జమిలి ఎన్నికతో అనేక ప్రయోజనాలు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ విధానం (జమిలి ఎన్నికల) 1967 లోనే ఉందని , ఆ రోజున దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయని , జమిలి ఎన్నిక విధానం కొత్తేమీ కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో దేశ భవిష్యత్తు కోసం జమిలి ఎన్నికలే శ్రేయస్కరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ , వన్ ఎలక్షన్‌తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని, లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృథా ఖర్చులు తగ్గుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు



పదేపదే పలుమార్లు ఎన్నికలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ ప్రోగ్రాం లో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు , వన్ నేషన్ వన్ ఎలక్షన్ జమ్మికుంట పట్టణ కన్వీనర్ ఆకుల రాజేందర్, కో కన్వీనర్ జీడిమల్లేష్, జడల శ్రీనివాస్, కోరే రవీందర్, కేతు పెల్లి రమాదేవి , పోలింగ్ బూత్ అధ్యక్షులు, కుల సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ అమలు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారంనాడు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.



# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. డివిజన్ పరిధి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పోరాటయోధుడు ఠాను నాయక్

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ముంద్రాయి దొర గుండాలతో పోరాడి వీర మరణం చెందిన ఠాను నాయక్ లంబాడీల పోరాట యోధుడని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు తిరుపతి నాయక్, రాజు నాయక్ అన్నారు. 75 వర్ధంతి సందర్భంగా ఠాను నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ లకావత్ రవి నాయక్, షెడ్యూల్ తెగల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోతు రాములు నాయక్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు నునావత్ నరసింహ నాయక్, గిరిజన సంఘాల నాయకులు గుగులోతు భాస్కర్ నాయక్, శ్రీను నాయక్, హాతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# హోంగార్డ్ కుటుంబానికి సహాయం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న హోంగార్డు మొగిలి అంజయ్య కుటుంబానికి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనిల్, జాఫర్, ప్రవీణ్ నాగరాజ్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# సీపీని కలిసిన సేవా సంస్థ సభ్యులు

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను పల్లవి స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు వద్నాల రాజు, నారదాసు వసంతారావు గురువారం కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

# రామేశ్వరాలయంలో వైద్య శిబిరం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వాసుదేవ హాస్పిటల్ సహకారంతో స్థానిక రామేశ్వరాలయంలో వాసవి క్లబ్ కాపుల్స్ ఆధ్వర్యంలో గురువారం భక్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం మందుల పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా జగదీష్, వంగళ రజిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకి నిధులు కేటాయించాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించాలని బీసీ సాధికారత సంఘం నాయకులు పొలాస నరేందర్ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభలో బీసీలు 56 శాతం ఉన్నప్పటికీ నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కోట్లలో బీసీల సంక్షేమం కోసం కేవలం 3.7 శాతంగా 11,405 కోట్ల నిధులు కేటాయించడం వలన రాష్ట్రంలోని బీసీ సంఘాలు తీవ్ర నిరాశ, నిస్పృహకు లోనైయ్యారని ఆవేదనను వ్యక్తము చేశారు. అంతరించి పోతున్న బీసీ కుల చేతి వృతుల వారికి జీవనోపాధి కరువై, బతకడం బరువై, వారి బ్రతుకులు చితికి పోతున్నాయన్నారు. బీసీ యువత, విద్యార్థి, మహిళ సంక్షేమం కొరకు మరియు బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందే విధంగా అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ ను సవరణ చేయాలని కోరారు.

## శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం



**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లో గురువారం ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు ఎంఏ సమద్ ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి మంథని పర్యటనకు వెళ్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు సమద్ తో పాటు పలువురు నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ శాసనమండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రికి సమద్ శాలువా కప్పి సత్కరించారు.



## పారితోషికం విడుదల చేయాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగన సర్వేలో విధులు నిర్వహించిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన పారితోషకాంను వెంటనే విడుదల చేయాలని కోరుతూ పి ఆర్ టి యు సంఘ నాయకులు గురువారం స్థానిక కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. 50 రోజులపాటు నిర్వహించిన సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు రావలసిన పారితోషికం ఇప్పటివరకు అందలేదని తెలిపారు.





# జోష్ నింపిన అల్ఫోర్స్ బ్లింక్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సా హకాలను అందించాలని, తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ఆచార్య యు.ఉమేష్ కుమార్, ఉపకుల పతి, శాతవాహన విశ్వవిద్యా లయం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినే త డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో బ్లింక్ పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డా.వి.నరేందర్ రెడ్డి సారధ్యంలో విద్యార్థులకు వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వ హించడం చాలా అభినందనీయమని మరియు ప్రోత్సాహకాలను అందిం చడం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని హర్షం వ్యక్తం చేసారు. డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయడం చాలా గొప్ప విషయమన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి జనని జనని", ఛలో...ఛలో వచ్చిందమ్మా...ఆనందం తెచ్చిందమ్మ, స్నేహితుడా... ఓ స్నేహితుడా, ఓయ్ బాటసారి.. చూద్దామా మన వేడుకలను చాలా ఆకర్షించాయి. ప్రతిభ పాటవ పోటీలలో, పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు.

# వాసుదేవ హాస్పిటల్‌లో థైరాయిడ్ వైద్య శిబిరం



టసమాజ సేవయే పరమావధిగా పనిచేస్తున్న తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసుదేవ హాస్పిటల్ సంయుక్తంగా గురువారం ఉచిత మెగా థైరాయిడ్ వైద్య శిబిరాన్ని స్థానిక వాసుదేవ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య భూమిక వహించిన వాసుదేవ హాస్పిటల్ అధినేత డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ థైరాయిడ్ లోపం వల్ల మానవునిపై పడుతున్న దుష్ప్రభావాన్ని తద్వారా ఇతర అవయవాలు ఎదుర్కొనే తీరును రోగులకు అవగాహన కల్పించారు. అట్లే సమాజ సేవలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సాయపడి తరించాలని ఈ సందర్భంగా సమాజ సేవలో తన వంతు పాత్రను పోషిస్తున్న తెలంగాణ శ్రీనివాసుల సేవాసమితి కార్యవర్గాన్ని అభినందించారు వారి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని అభిలషించారు. ఈ సందర్భంగా నిర్వహించిన థైరాయిడ్ శిబిరంలో సుమారు 150 - 200 మంది రోగులకు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఎలగందుల శ్రీనివాస్, డా.బి.సునీల్ రాజ్, డా. రాజేంద్రప్రసాద్, డా. సాయి మేఘన, డా.సౌమ్య, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ నుండి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఈద కుమారస్వామి, గవర్నర్ చెరిమెల వెంకటేశ్వర్లు, చీకోటి శ్రీనివాస్ గాంధీ, పులాల శ్యామ్, తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి నుండి వ్యవస్థాపక చైర్మన్ వుట్కూరి శ్రీనివాస్ రెడ్డి సభ్యులు పైడా శ్రీనివాస్, దూస శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పడమటింటి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, గిరిధర్ శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి, గండిపెల్లి, తోటిపెల్లి ఘనత చాడదే..

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్**



**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** కరువుకు నిలయం మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ వర్గానికి త్రాగు సాగు నీరు రావాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ 4 దశాబ్దాల ప్రజా పోరాటల ఫలితంగా 2007 అప్పటి ఇందుర్తి శాసన సభ్యులుగా శాసన సభలో సిపిఐ పక్షనేత పని చేస్తున్న చాడ వెంకటరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దీవంగనేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిని ఒప్పించి మెప్పించి హుస్నాబాద్ కు రప్పించి గౌరవెల్లి,గండిపెల్లి తోటిపెల్లి ప్రాజెక్టుల నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తు శంకుస్థాపన చేయించిన ఘనత కేవలం చాడ వెంకటరెడ్డికే దక్కిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. శ్రీరాం సాగర్ వరదకాల్వ సాధన కోసం నిజామాబాద్ జిల్లా బాల్కొండలోని శ్రీరాం సాగర్ వరదకాల్వ ద్వారా మెట్ట ప్రాంతమైన ఇందుర్తి నియోజకవర్గంలో హుస్నాబాద్ ప్రాంతంలోని పల్లెల్లో,గ్రామాల్లో పాదయాత్రలు చేసి 24 గంటల పాటు కలెక్టర్ ఆఫీస్ ముట్టడి ఎడ్లబండి రాస్తారోకో కరీంనగర్ జిల్లా కేంద్రం దిగ్బంధనం లాఠీ చార్జీలు తలలు పగిలిన నేలకు రాలిన నెత్తుటి సాక్షిగా సిపిఐ వరదకాల్వ సాదించిన ఘనత చాడ వెంకటరెడ్డికే ఇంకేవ్వరికి దక్కదని గడిపె మల్లేశ్ అన్నారు. బిఆర్ఎస్ పాలకుల వివక్షతో నేటి వరకు గౌరవెల్లి గండిపెల్లి ప్రాజెక్టులు పూర్తి కాకుండా ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయలేక పోయాయని అధికారంలో ఉన్న రెవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిధులు మంజూరు అయినప్పటికీ వఖ్యగ్డ కాల్వలు పూర్తి కాలేదని గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు గండిపెల్లి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు.


DON'T SAY
PAIN
MORNING
REPLACE @
Knee Replacement
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
For Appointment
9985 104 108